క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) శివారు పెద్దతండా జీపీలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఫీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దతండా జీపీలో సర్వేనంబర్ 108, 109లోని 1.20 ఎకరాల భూమిలో పేదలకు 75గజాల చొప్పున పంపిణీ చేస్తామని ఆయన వివరించారు. పేదలు ఈనెల 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సేవలు అభినందనీయం

నెల్లికుదురు: హైదరాబాద్‌కు చెందిన ఎన్‌జీఓ హైదరాబాద్ యూత్ అసెంబ్లీ (స్కీం 12) సేవలు అభినందనీయమని ఎంపీ మాలోతు కవిత కొనియాడారు. మండలంలోని మునిగలవీడు గ్రామంలో జిల్లా సెకండరీ పాఠశాలలోయూత్ అసెంబ్లీ స్కీం12 వారి ఆర్థికసాయంతో రూ.1.20లక్షలతో మరుగుదొడ్లు, మూత్రశాలలను మరమ్మతులు చేయించిన వాటిని ఎంపీ కవిత శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లాని నవీన్‌రావు, సంస్థ ప్రతినిధులు చైర్మన్ రితీష్‌రెడ్డి, నిహాల్ కృష్ణ, వైస్ చైర్మన్లు ఆదిత్య, సుజల్ పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్: మండలంలోని మడిపెల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి, ముత్తలమ్మ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రామసహాయం కిషోర్‌రెడ్డి, ఎంపీపీ తూర్పాటి అంజయ్య, సర్పంచ్ వేల్పుల అంజలీ, ఉప సర్పంచ్ రామలింగం పాల్గొన్నారు..

మంత్రి రాజీనామా చేయాలి

నెహ్రూసెంటర్: ఒడిశా రైలు ప్రమాద ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి రాజీనామా చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న శనివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వేలో సిబ్బంది కొరత ఉందని, ఆధునిక టెక్నాలజీ వాడకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

బైక్‌ర్యాలీ

కేసముద్రం: నర్సంపేట పట్టణంలో జరగనున్న ఎంసీపీఐ(యూ) పార్టీ రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలంటూ మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, నాయకులు బిచ్చానాయక్, ఉపేందర్, వేల్పుల వెంకన్న, వీరన్న, భాస్కర్ పాల్గొన్నారు.

పార్థసారధి ఆశయ సాధనకు కృషి చేయాలి



నెహ్రూసెంటర్: సీపీఐ సీనియర్ నాయకులు అమరజీవి పార్థసారధి (ఖన్న) ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారధిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్థసారధి వర్ధంతి సభ శనివారం నవీన్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వరిపెల్లి వెంకన్న, వెంకన్న, నాయకులు శ్రావణ్, రవీందర్, రమేష్ పాల్గొన్నారు.

వేడుకలను ఘనంగా నిర్వహించాలి

మహబూబాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం వేడుకలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 22 వరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ టి.ప్రసన్నరాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీహరి పాల్గొన్నారు.

తులసీ దళాలతో అర్చన



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భక్తులు స్వామి వారికి తులసీ మాలలు అందజేయగా ఆలయ ప్రధాన అర్చకుడు ఎంవీ.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి వారికి తులసీ దళాలతో అర్చన పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎండలు మండుతున్నప్పటికీ భక్తులు స్వామి వారి దర్శనానికి తరలివచ్చి పూజల్లో పాల్గొని తరించారు. ఈ సందర్భంగా శ్రీవేంకటేశ్వర స్వామి వారిని శోభాయమానంగా అలంకరించారు.

అంబరాన్నంటిన రైతు సంబురాలు

జిల్లా వ్యాప్తంగా శనివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లోని రైతువేదికల్లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నాయకులు ఎడ్లబండ్లతో రైతువేదిక భవనం వరకు ర్యాలీగా బయలుదేరారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, రెడ్యానాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టగానే రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు సాగు, తాగునీటి కోసం రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాక అలాంటి ఇబ్బందులు లేకుండా పోయాయని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్



కురవి: నేరడలో జరిగిన సభలో మాట్లాడుతున్న ఎంపీ కవిత



గూడూరు రైతువేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



నర్సింహులపేట: ఎడ్లబండిపై వస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్



నెల్లికుదురు: మునిగలవీడులో ఎమ్మెల్సీ రవీందర్‌రావు..



దంతాలపల్లిలో ఎంపీపీ ఉమామల్లారెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి



మహబూబాబాద్ రూరల్: ఎంపీ కవితకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



చిన్నగూడూరు: ఉగ్గంపల్లి రైతువేదికలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సునీత



దోర్నకల్: గొల్లచర్లలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి



పెద్దవంగర: మాట్లాడుతున్న ఎంపీపీ రాజేశ్వరి



గార్ల: మాట్లాడుతున్న ఏఓ కావటి రామారావు



మరిపెడ రూరల్: బుర్హాన్‌పురం రైతువేదికలో మాట్లాడుతున్న హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాసరావు



మరిపెడ రైతువేదికలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్



బయ్యారం: మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు



మహబూబాబాద్ రూరల్: ఆమనగల్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డేవిడ్



కేసముద్రం: మహిళా రైతుకు అన్నం తినిపిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

బ్రిజ్ భూషణ్‌ను కఠినంగా శిక్షించాలి

నెహ్రూసెంటర్: భారత రెజ్లర్లపై వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ, భారత రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను కఠినంగా శిక్షించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మూడు కొట్ల సెంటర్‌లో బ్రిజ్‌భూషణ్ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, కార్యవర్గ సభ్యులు చింతకుంట్ల వెంకన్న, వరిపెల్లి వెంకన్న, శ్రావణ్, రవి, తండ శ్రీనాథ్, హర్ష, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

రెండెకరాల మామిడితోట దగ్ధం

గార్ల: ఇద్దరు రైతులకు చెందిన 2 ఎకరాల మామిడితోట దగ్ధమై సుమారు రూ.5లక్షలు నష్టం వాటిల్లిన సంఘటన సత్యానారాయణపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలిలావున్నాయి. గార్ల మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన రావిపాటి నాగమళ్లేశ్వరి, నిమ్మగడ్డ రాధాభాస్కరిలకు చెందిన చెరో ఎకరం మామిడితోటను పక్కరైతు తన మొక్కజొన్న చెనులో చెత్తకు నిప్పుపెట్టగా గాలికి ఇద్దరు రైతుల మామిడితోట కాయలతో సహా చెట్లు కాలిపోయాయి. సంఘటనా స్థలాన్ని తహసీల్దార్ రాము సందర్శించారు. బాధిత రైతులు పక్కరైతుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



అగ్నికి ఆహుతైన మామిడితోట

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గుగులోత్ బాలునాయక్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, వార్డు కౌన్సిలర్ భవానినగర్ కాలనీలో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మురళి, ఉపాధ్యాయులు వాసుదేవ్, వెంకన్న, భారత్‌వ్యాస్, ప్రతిభ, శ్రీదేవి, అశోక్‌రెడ్డి, శోభ, ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు. శనిగపురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం హెచ్‌ఎం కోట కనకయ్య, ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు.

నెల్లికుదురు: సర్కారు బడుల్లోనే సకల సౌకర్యాలతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందని, తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపించి మంచి ప్రయోజకులను చేయాలని ఎంఈఓ గుగులోతు రాము పిల్లల తల్లిదండ్రులను కోరారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి ఎంపీపీఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో పిల్లలు నమోదు కోసం గడపగడపకు వెళ్లి పిల్లలను ప్రభుత్వ బడులకు పంపాలని కోరారు. ఉపాధ్యాయులు గంగాధరి శ్రీనివాస్, రవికుమార్, రాధిక, కవిత పాల్గొన్నారు. మాధవాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ ఆధ్వర్యంలో సర్పంచ్ బొబ్బ పద్మవెంకట్ రెడ్డి కరపత్రాలను ఆవిష్కరించారు. పాఠశాల చైర్‌పర్సన్ వెంకన్న, సర్పంచ్ పద్మవెంకట రెడ్డి, పాల్గొన్నారు.

కురవి: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) గ్రామంలో హెచ్‌ఎం పి.లక్ష్మయ్య, సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, తల్లిదండ్రుల సమక్షంలో బడిబాట కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి తిరిగి బడీడు పిల్లలను కలిశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జబ్బరుల్లాబేగ్, రమ, బిక్షపతి, లక్ష్మా, ఎల్లయ్య, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లిలో..



నెల్లికుదురు: బడిబాట కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతున్న అధికారులు, ఉపాధ్యాయులు



కురవి: బడిబాటలో పాల్గొన్న జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి

ఉత్తమ రైతులకు ఘన సన్మానం



కేసముద్రం: రైతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



మహబూబాబాద్ రూరల్: వేనునూరులో ఉత్తమ రైతును సన్మానిస్తున్న ఎంపీపీ మౌనిక



నెల్లికుదురులో..

కేసముద్రం: ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు నిండుమనసుతో దీవించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో రైతులను సన్మానించారు.

నెల్లికుదురు: మండలంలోని చిన్ననాగారం క్లస్టర్‌లోని చిన్ననాగారం గ్రామానికి చెందిన ఉడుత సంతోష్‌తోపాటు వివిధ క్లస్టర్ గ్రామాల్లో రైతులను ఎంపిక చేసి రైతు వేదికల్లో శాలువాతో ఘనంగా సన్మానించినట్లు ఏఓ నెలకుర్తి రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాందాస్, నాయకులు పరుపాటి వెంకట్‌రెడ్డి, కసకబోయిన విజయ్ యాదవ్, యాసం రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఏఈఓలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని వేనునూరులో జరిగిన రైతు సంబురాల్లో ఎంపీపీ భూక్య మౌనిక ఉత్తమ రైతులను సన్మానించారు.

హరీశ్‌రావు జన్మదిన వేడుకలు

నెహ్రూసెంటర్: రాష్ట్ర వైద్యారోగ్యశాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని అర్బన్ పీహెచ్‌సీలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్, డాక్టర్ రూప, ఆరోగ్య విస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, స్టాఫ్‌నర్సు సువర్ణ, ఫార్మసిస్టు సృజన, డీఈఓ శారద పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: మొక్క నాటుతున్న వైద్య సిబ్బంది

బియ్యం పంపిణీ

గూడూరు: మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాపిడి శ్రీపాల్‌రెడ్డి సహకారంతో 40మంది నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ ఎండీ. ఖాసీం, నూకల సురేందర్, కాల్సాని వేణుమాధవ్‌రెడ్డి, కోఆప్షన్ ఎండీ.రహీంపాష పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

గార్ల: మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలను హరీశ్‌రావు యువసేన జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌కె యాకూబ్‌పాషా శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత గార్లలోని బీఎస్‌ఎస్ అనాథ పాఠశాలలో పిల్లలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భూక్యా రామ్‌సింగ్, శ్రీకాంత్, పాల్గొన్నారు. మండలంలోని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది మొక్కలు నాటారు. కార్యక్రమంలో డాక్టర్లు అవినాష్, సాజియా, వేణుమాదవ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రేషన్ డీలర్ల సమ్మె

డోర్నకల్: గౌరవ వేతనం కల్పించాలని డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్లు శనివారం నుంచి సమ్మె బాటపట్టారు. రేషన్ బియ్యం విక్రయాలను నిలిపి సమ్మె ప్రారంభించారు. ఈసందర్భంగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తేజావత్ లక్ష్మానాయక్, మండల నాయకులు రాజారాం మాట్లాడుతూ.. రాష్ట్ర జేఏసీ ఆదేశాల మేరకు గౌరవ వేతనం కోసం సమ్మెబాట పట్టినట్లు తెలిపారు. డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు.

లబ్ధిదారుల ఎంపిక

డోర్నకల్: స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం మైనారిటీ రుణాల లబ్ధిదారుల ఎంపిక కోసం డ్రా నిర్వహించారు. రెండు రూ.2 లక్షల యూనిట్లు, రెండు ఒక లక్ష రూపాయల యూనిట్లకు మున్సిపాలిటీ పరిధి నుంచి 75మంది దరఖాస్తు చేసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ సమక్షంలో డ్రా నిర్వహించి నాలుగు యూనిట్లకు నలుగురు లబ్ధిదారులను ఎంపిక చేశారు.

జయప్రదం చేయాలి

బయ్యారం: ఈనెల 5,6 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న పీవైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం శనివారం పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ప్రభాకర్, మురళి, గిరి తదితరులు పాల్గొన్నారు.

నివాళి



మరిపెడ రూరల్: మండలంలోని తానంచర్ల గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు పాశం నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె దశ దిన కర్మకు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరై నర్సమ్మ చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాంచంద్రు నాయక్, నరేష్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలి



గార్ల: తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్, గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ సురేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులకు గిరిజన బంధు ఇవ్వాలని, ఎస్టీ రిజర్వేషన్ 14 శాతానికి పెంచాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో అనిల్‌నాయక్, తరుణ్‌నాయక్, ఉదయ్‌నాయక్, రమేష్‌నాయక్, మోతీలాల్, మోహన్, రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



బయ్యారం: మండలంలోని వెంకట్రాంపురంలో యాదవ కులస్తులు నూతనంగా నిర్మించిన గంగదేవత ఆలయంలో గంగమ్మ విగ్రహం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా యాదవులు తమ కుటుంబాలతో సహా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుల పెద్దలు దేవేశ్వరరావు, శ్రీను, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రామచంద్రాపురంలో నూతనంగా నిర్మించనున్న గంగ దేవత ఆలయ నిర్మాణంకు శనివారం యాదవులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, కులస్తులు లింగయ్య, కట్టమల్లు, ఉప్పలయ్య, భద్రయ్య, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.